వ్యాస కౌముది



## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

76

**తొలి మాట:** *ప్రపంచ పాఠకులను విశేషంగా ఆకర్షించి, ఆకట్టుకుని, వారిచేత ఆదరించబడుచున్న, అసమాన తెలుగు మాస పత్రిక "**కౌముది**' లో ప్రచురితమైన నా 'మనభారతం' వ్యాసం జనవరి 2010 నుండి డిసెంబర్ 2015 వరకు నిరాటంకంగా 72 నెలలు ప్రచురితమయింది.* కాని సమయాభావం వల్ల జనవరి 2016 నుంచి కొన్ని బాధ్యతలవల్ల ఈ వ్యాసాలు కొనసాగించుటకు వీలు కాలేదు.

*ఇప్పుడు సమయం దొరికినందువల్ల 'కిరణ్ ప్రభ' గారి సమ్మతితో భారత విశేష చరిత్ర ను ప్రతిబింబించే ఈ 'మన భారతం' వ్యాసం ఈ సంచిక ద్వారా ఈ వ్యాసంతో మళ్ళీ కొనసాగిస్తున్నాను.*

# చేజారిన భారతదేశ రత్నరాజములు-4

నీల వజ్రం-2 (Blue Diamond/Hope Diamond)

### ఇంతవరకు తెలుసుకున్న వృత్తాంతం



*కోహినూర్ వజ్రం తరువాత అతి ప్రముఖమైన నీల వజ్రం (Blue డైమండ్) సుమారు 110 కోట్ల (1.1) బిలియన్) ఏళ్ళక్రితం గుంటూరు జిల్లాలోని 'కొల్లూరు' గనుల భూగర్భం లో ఏర్పడింది. ఎప్పుడు బయల్పడిందో తెలియదు గాని, 1642 వరకు ఈఅసమాన వజ్ర రాజం కాకతీయుల కాలంలో నిర్మిచబడిన రామాలయంలో ఉన్న సీతా మాత విగ్రహంలో భృకుటిలో అమర్చబడి, నీల కాంతులను వెదజల్లుతూ ఉండేది. 112.23 కారెట్లు బరువున్న నీల వజ్రాన్ని ఫ్రెంచి వజ్రాల వ్యాపారి 'Jean Baptiste Tavernier' 1655 లో గోలుకొండ సుల్తానుల నుండి దొంగిలించి ఫ్రాన్స్ కు చేరవేశాడు. అతను దీనిని ఫ్రాన్స్ రాజు Louis XIV కు అమ్మాడు. అప్పుడు దీని ఖరీదు 220,000 livres. ఇది 480 కిలోల మేలిమి బంగారం వెలకు సమానం! రాజు Loius XVI, రాణి Marie Antionette లకు 16 అక్టోబర్ 1793 తేదీన మరణదండనలు విధింప బడిన తరువాత ఒక గజ దొంగ 'Cadet Guillot' కొన్ని వజ్రాభరణాలను రాజ ప్రాసాదంనుంచే తస్కరించాడు. వీటిల్లో నీల వజ్రమున్న 'Order of the Golden Fleece' pendant కూడా ఉంది. వీటినన్నిటిని Guillot లండన్ చేరవేసాడు.*

## మిగతా విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం

1796 లో నీల మణిని Guillot అమ్మటానికి ప్రయత్నయించేటప్పుడు తోటిదొంగ 'Lancry de la Loyelle' దీనిని బలవంతంగా స్వాధీనం చేసుకుని Guillotను కారాగారంలో పెట్టించాడు. ఈ మహామణి 1806 లో 'Prince Regent George' (ఆ తరువాత 4 వ జార్జిగా బ్రిటన్ సింహాసనమెక్కాడు) భార్య 'Caroline Brunswick' స్వాధీనమయింది.

భర్తను విడిచి పెట్టిన తరువాత ఈమె ఆర్థిక కష్టాల పాలయ్యి తన వద్ద ఉన్న వైఢూర్యములతో పాటు నీల మణిని కూడా అమ్ముకోవలసి వచ్చింది. తత్ఫలితంగా లండన్ వజ్రాల వర్తకుడు 'Daniel Eliason' ఈ మణికి క్రొత్త యజమాని అయ్యాడు.
అంతకు ముందే ఈ మణి ముక్కలు చేయబడింది. వీటిల్లో పెద్దది, త్రిగుణీకృతమైన కాంతిని వెదజల్లుతూ,
భవిష్యత్తులో 'హోప్ డైమండ్' గా ప్రశస్తి పొందిన నీలమణి భాగం 45.54 కారెట్ల పరిమాణానికి తగ్గిపోయింది. మిగతా ముక్కల గురించిన వివరాలు తెలియవు.

1812 లో 4 వ జార్జ్ నీల మణిని Daniel Eliason నుంచి బహుమతిగా స్వీకరించాడు. 1830 లో ఈ రాజు మరణం తరువాత అయన ఉంపుడుగత్తె ' Elizabeth Cunningham' ఈ మణిని తస్కరించి, ధన వంతుడు, లండన్ కు చెందిన బ్యాంక్ యజమాని 'Thomas Hope' కు 90,000 డాలర్లకు అమ్మింది. ఈ మన తెలుగు మణి 'Hope ' కుటుంబంలోకి వెళ్లిన తరువాత అది 'Hope Daimomd' గా పేరు గాంచింది. ఆ తరువాత ఇతని సోదరుడు 'Henry Philip Hope' దీనికి క్రొత్త యజమాని అయ్యాడు.

1839 లో Henry Philip Hope మరణించిన తరువాత అతని అన్న కుమారులు ముగ్గురు ఈ మణి కొరకు న్యాయస్థానంలో 10 ఏళ్ళు పోరాడారు. చివరకు ఇది 1849 లో 'Henry Thomas Hope' పరమయింది. ఈ అద్భుతమైన మణి 1851 లండన్ లో జరిగిన 'Great Exhibition ' లోను, 1855లో పారిస్ లో జరిగిన 'Exposition Universelle' లోను ప్రదర్శితమయింది. 1862 లో డిశంబర్ 4 వ తేదీన అయన భార్య 'Anne Adel ' స్వంతమయింది. 1884 లో ఈమె కాలం చాలించింది.

వెంటనే ఈమె కనిష్ట పుత్రుడు 'Henry Francis Pelham Clinton' దీనికి క్రొత్త యజమాని అయ్యాడు. 1887 లో యుక్త వయస్కుడైన తరువాత ఈతని పేరు 'Lord Francis Hope ' గా మారింది. తద్వారా ఈ మణి Hope డైమండ్ గా మరింత ప్రాచుర్యం పొందింది.



1894లో 'Lord Francis Hope' అమెరికన్ గాయకురాలు 'Mary Yohé' ను పరిణయమాడాడు. వివాస సమయంలో హోప్ డైమండ్ ఈ వధువు కంఠాన్ని అలంకరించింది. విలాస పురుషుడైన 'Francis Hope' అప్పుల పాలయ్యి 1901 లో ఈమణిని 29,000 పౌండ్లకు విక్రయించాడు. (ఇది 2015 లో 2,704,230 పౌండ్లకు సమానం). దీనిని కొనుక్కున్న 'Adolph Weil' అనే వజ్రాల వ్యాపారి ౧౯౦౨ లో న్యూయార్క్ వజ్రాల వర్తకుడు 'Simon Frankel ' కు 250,000 డాలర్ల కు (50,000 పౌండ్లు) అమ్మివేశాడు. ఇతను వెంటనే మన నీల మణిని న్యూయార్క్ తీసుకువెళ్లాడు. **బ్రిటన్ లో 110 ఏళ్ళు నివాసమున్న మన కొల్లూరు నీల మణి 1902 లో అమెరికాలో అడుగుపెట్టింది.**

### అమెరికా లో నీల మణి నివాసం.

ఈ హోప్ డైమండ్ Simon Frankel వద్ద ఉన్న కాలంలో అతని వజ్రాల వ్యాపారం ఆర్థికంగా చాలా నష్టపోయింది. అది భరించ లేక అతను ఈ వజ్రాన్ని టర్కీ దేశపు వ్యాపారి 'Selim Habib' ద్వారా Ottomon రాజు 'Sultan Abdulhamid' 400,000 ఫ్రాంకులకు

అమ్మాడు. 1909 లో తన సింహాసనం ఆపదలో పడినప్పుడు దీనిని మరో పారిస్ వర్తకుడు 'Simon Rosenau' కు 400,000 ఫ్రాకులకు అమ్మాడు. నిశిత బుద్ధి గల Rosenau దీనిని మరో పారిస్ వజ్రాల వర్తకుడు 'Pierre Carter' 550,000 ఫ్రాంకులకు అమ్మి 150,000 ఫ్రాంకుల లాభం చవిచూశాడు.

*హోప్ డైమండ్ గుణగణాలను Pierre Carter విస్తృతంగా ప్రచారంచేసి 300,000 డాలర్లకు అమెరికన్ యువ దంపతులు 'Ned-Evalyn McLean' లకు అమ్మాడు 1911 లో. ఈదశలో హోప్ వజ్రం అనేక చిన్న చిన్న వజ్రాల సముదాయంతో పరివేష్టితమై ఒక ప్లాటినం చట్రంలో అమర్చబడింది. అద్భుతమైన కాంతిని వెదజల్లే ఈమణిని Evalyn McLean అనేకసార్లు ధరించి విందులలో పాల్గొంది. దీని భద్రతకు McLean దంప తులు 'Leo Costello', 'Simeon Blake' అనే ఇద్దరు డిటెక్టివ్ లను కాపలా ఉంచారు. అదీ గాక, ఒక ప్రత్యేక వాహనంలో హోప్ డైమండ్ ను ఇంటినుంచి ఖజానా భవంతికి, తిరిగి ఇంటికి తీసుకువెళ్ళేవారు భద్రతా సిబ్బంది.*

హోప్ డైమండ్ గుణగణాలను Pierre Carter విస్తృతంగా ప్రచారం చేసి 300,000 డాలర్లకు అమెరికన్ యువ దంపతులు 'Ned-Evalyn McLean' లకు అమ్మాడు 1911 లో. ఈ దశలో హోప్ వజ్రం అనేక చిన్న చిన్న వజ్రాల సముదాయంతో పరివేష్టితమైన ఒక ప్లాటినం చట్రంలో అమర్చబడింది (క్రింద బొమ్మ చుడండి.}. అత్యద్భుతమైన కాంతిని వెదజల్లే ఈ మణిని Evalyn McLean అనేక సార్లు ధరించి విందులలో పాల్గొంది. దీని భద్రతకు McLean దంపతులు 'Leo Costello', 'ESimon Blake' అనే ఇద్దరు డిటెక్టివ్ లను కాపలా ఉంచారు. అదీగాక, ఒక ప్రత్యేక వాహనంలో హోప్ వజ్రాన్ని ఇంటినుంచి ఖజానా భవంతికి, తిరిగి ఇంటికి తీసుకువెళ్ళేవారు భద్రతా సిబ్బంది.

1947లో Evalyn McLean మరణించే ముందు ఈ వజ్రాన్ని తన మనవళ్లకు దక్కేటట్లుగా వీలునామా వ్రాసి, వీరిలో పెద్ద మనవడికి 25 ఏళ్ళు వచ్చేవరకు అది ధర్మకర్తల (trustees) సంరక్షలో ఉండాలని నిర్దేశించింది. కాని ఆమె విడిచి వెళ్లిన అప్పులు తీర్చటానికి ధర్మకర్తలు 1949 లో న్యూయార్క్ వజ్రాల వ్యాపారి 'Harry Winsan' కు అమ్మారు. అప్పటినుంచి 10 ఏళ్ళు Evalyn McLean ధరించిన హోప్ వజ్ర సహిత కంఠహారాన్ని అనేక ప్రముఖ వజ్ర ప్రదర్శనలలో ప్రముఖ స్థానం అలంకరించింది. 1955 ఆగష్టు 16న ఈ వజ్రం TV Quiz Show 'The Names' the Same' అనే పేరు మీద ప్రముఖంగా చూపించబడింది.

1958 లో Washington, D.C. లో ఉన్న Smithsonian Museum ఖనిజ శాస్త్రజ్ఞుడు 'George Switzer' ఈ హోప్ వజ్రాన్ని తమ National Museum of Natural History కు విరాళంగా ఇవ్వమని Harry Winston ను కోరాడు. దీనికి Winston స్పందించి 1958 నవంబర్ 10 వ తేదీన మన కొల్లూరు తెలుగు మణి రాజాన్ని ఈ మ్యూజియం కు పంపించాడు. మణిని ఒక అట్ట పెట్టె లో ఒక కాగితంలో చుట్టి 250 మిలియన్ డాలర్ల కు భీమా చేసి $2.44 పోస్టల్ మ్యూజియం కు పంపించటం జరిగింది.

ఈ మ్యూజియం లో ఈ అసమాన భారత రత్న రాజం Specimen # 2178868 గా నమోదు అయింది. అప్పటి నుండి హోప్ డైమండ్ అనబడే మన నీల మణి Simthsonian Museum లోనే ఉంది కోట్లాది సందర్శకులను అలరిరిస్తూనే ఉంది. అంతేకాదు. నాలుగు దశాబ్దాలపాటు ప్రపంచంలో అనేక వజ్రాల ప్రదర్శనలలో హోప్ వజ్రం మకుటాయమానం గా వెలుగొందింది.

1997 లో జరిగిన మ్యూజియం పునరుద్ధరణ తరువాత ఈ వజ్రమున్న నెక్లెస్ 250,000 డాలర్ల భీమా భద్రతతో ఉంది. మ్యూజియం సంరక్షణాధికారి భారతావని చేజార్చుకున్న ఈ అసమాన జాతి రత్నం 'Priceless'' (విలువ వెలకు అతీతం) అని పేర్కొన్నాడు.

Smithsonian మ్యూజియం కు ఈ హోప్ మణి అనబడే మన నీలి వజ్రం చేరిన తరువాత అనేక బహుకృ తమయిన వస్తువులు రావటం మొదలెట్టాయి.

టావెర్నియర్ 1655 లో దొంగిలించిన తదాది నీల మణిని స్వంతం చేసుకున్న వారిలో అత్యధికులు అకాల మృత్యువాత పడటం గాని, ఆర్థికంగా నష్టపోవటం గాని, ఇతరత్రా కష్ట నష్టాలపాలు అవ్వటం గాని జరిగింది. ఈ దుష్పరిణామాలు అంతకు ముందు వందలాది ఏళ్ళుగా నీల మణిని తన భృకుటిలో అమర్చుకున్న తల్లి సీతా దేవి శాప ప్రభావ మేమో మరి!!

(కొనసాగింపు వచ్చేనెలలో)

**మీ అభిప్రాయాలను పంపించేందుకు నా ఇ-మెయిల్: dr_vs_rao@yahoo.com**

COMMENTS